తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
02 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :




## మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతమైన

# నెల రోజుల ప్రస్థానం

వార్తా లోపలి పేజీలో

## రాజకీయాలకు వన్నెతెచ్చింది బిరుదు రాజమల్లు

వార్తా లోపలి పేజీలో

### విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి

## పోషకాహారం ఎంతో ముఖ్యం

### ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

వార్తా లోపలి పేజీలో

## సోలార్ విద్యుత్‌పై విస్తృత ప్రచారం కల్పించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సేతు అభియాన్ సదస్సులను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా సమీపంలోని విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన పీఎం సూర్య ఘర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే సేవా సేతు అభియాన్ క్యాంప్‌లో ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఎన్పీడీసీఎల్, టీజీ రెడ్కో అధికారులు, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు ఒకేచోట లభిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యుత్ వినియోగదారుడు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, ఉద్యోగులు అధికంగా నివసించే కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పీఎం సూర్య ఘర్ పథకం, సోలార్ విద్యుత్ వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ గంగాధర్,డీఈ బాలయ్య, ఏడీఈ మల్లేశం, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సోలార్ వెండర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతుల ప్రారంభం

### రూ.1.05 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :**



కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా 2వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్మార్ట్ సిటీలో రూ. 1.05 కోట్ల నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అధునీకరణ పనుల వసతి సౌకర్యాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. విద్యార్థులకు పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన పనుల్లో భాగంగా నూతనంగా అధునీకరణ చేసిన డైనింగ్ హాల్, స్టేజ్ ను ప్రారంభించి, పాఠశాలల్లో చేపట్టిన కంపోండ్ వాల్, టెర్రస్ ఫ్లోరింగ్, మరుగు దొడ్లు, గ్రానెట్ ఫ్లోరింగ్, బోర్ వేల్స్, ఇంపీరియల్ కోర్ట్, పేయింటింగ్, తరగతి గదుల అధునీకరణ, తదితర వసతి సౌకర్యాలను పరిశీలించారు.

**సంకల్ప అభియాన్ - అంగన్వాడీ మిలన్ సేవా'లో సందడి చేసిన కేంద్ర మంత్రి**

స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సంకల్ప అభియాన్'లో భాగంగా నిర్వహించిన 'అంగన్వాడీ మిలన్ సేవా' కార్యక్రమంలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పోరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన 'పోషకాహారం పై మాట – ముచ్చట' ప్రదర్శనలో వివిధ రకాల పోషకాహార పదార్థాల స్టాళ్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా పోషకాహార పదార్థాలను పంపిణీ చేసి చిన్నారులతో సందడి చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో బోధన, అభ్యాసన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేవల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిని, ఆశా వర్కర్లను తమ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మెప్మా సివోలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 జనంసాక్షి:**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు వ్యక్తిగతంగా బీ.ఎల్.ఓలను నేరుగా కలువకుండా, ఆన్లైన్ లో ఈ-మెయిల్, వాట్సప్ ల ద్వారా కూడా సంబంధిత ధృవీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మ్యాపింగ్ జరగని వారికి, పేరు, ఇతర వివరాలలో వ్యత్యాసం కలిగి ఉన్న వారికి ఎస్ఐఆర్ లో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి విచారణ పక్కాగా జరపాలన్నారు. అనర్హులుగా ఉన్నట్లు నిర్ధారణ అయితే, అలాంటి వారికి స్పీకింగ్ ఆర్డర్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు. ఇంకనూ ఎవరికైనా నోటీసులు జారీ కాకపోతే వెంటనే నోటీసులు అందజేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఇంకనూ 6106 మందికి నోటీసులు అందించాల్సి ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో 3865 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆర్మూర్ లో 1631, బోధన్ లో 16, బాన్సువాడ సెగ్మెంట్ లో 437, బాల్కొండ నియోజకవర్గంలో 157 నోటీసులు ఇంకనూ అందించాల్సి ఉందని తెలిపారు. వీరిలో అత్యధిక మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం, ఓటరు జాబితాలో పొందుపరచిన చిరునామాలలో ఉండకపోవడం వంటి కారణాల వల్ల నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. బీ.ఎల్.ఓలను క్షేత్రస్థాయిలో వారి ఇళ్ళకు పదేపదే పంపిస్తూ నోటీసులు అందించే ప్రయత్నం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేస్తున్నామని, ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓల కార్యాలయాల నోటీసు బోర్డులలో కూడా సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగా, ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు బీ.ఎల్.ఓలను నేరుగా కలిసే అవకాశం లేనట్లైతే ఆన్లైన్ ద్వారా వాట్సప్,

మిగతా 2లో

# ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న నిజామాబాద్ పోలీస్ కళాబృందం

**మాదకద్రవ్యాల వైపు యువత మొగ్గుచూపకుండా చర్యలు**

**రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తం , మహిళల రక్షణకోసం కొత్త చట్టాలపై అవగాహన**

**జనవరి నుండి సెప్టెంబర్ వరకు 106 అవగాహాణ కార్యక్రమాల నిర్వాహణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 జనంసాక్షి:**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్య పర్చుడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ఒక కళాబృందముగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ , ముఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ , ప్రజలను కొంత మంది స్వార్థ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసు కుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టనీగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టింది. పలెల్లల్లో , పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళా బృందం పాటల నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే , మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే సందేశాన్ని చక్కగా వివరిస్తుంది.నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు" పోలీను కళా బృందం " ఇందులో భాగంగా ప్రజల జీవితాలలో వెలుగు నింపుటకు స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టింది. అట్టి స్వచ్ఛంద పోలీసు వ్యవస్థ వీరు ప్రతీ పల్లె పల్లెలు తిరిగి రాత్రి ఆనక, పగలు అనక ప్రజలకు పాటల రూపంలో మరియు నాటక రూపాలలో పీడిత ప్రజలను చైతన్య పరుస్తూ వారి బయందోళనలను పారద్రోలివారి యొక్క జీవితాలలో వెలుగు నింపటముతో నిజామాబాద్ పోలీస్ కళా బృందం సభ్యులు అహోర్నిషలు కృషి చేస్తున్నారు.ఈ పోలీస్ కళాబృందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు మరియు నాటకాల రూపంలో చైతన్యం కలిగించడం.ఇందులో ప్రధానంగా పోలీస్ కళాబృందం చైతన్య పరుస్తున్న అంశాలు.కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, కల్తీ కల్లువలన అనారోగ్యానికి గురవుతారని
రోడ్డు భద్రతపై అవగాహన: ముఖ్యంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టు కోకపోవడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం. అతి వేగంగా వెల్లడం, మద్యం సేవించి వాహానం నడపటం, రాంగ్ రూట్లో వెల్లడం,ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతీ ఒక్కరి ప్రధాన కర్తవ్యం,మహిళల రక్షణ కోసం ప్రస్తుతం కొత్త చట్టాలపై మహిళలకు అవగాహణ, వారి రక్షణే ప్రధాన ధ్వేయం.మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126-59795 లేదా డయల్ 112 కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని,మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు అఇఎఖీ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చు,అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 112 ఉపయోగించు కోవాలని,ఆన్లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి. ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని,
మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి. మాదక ద్రవ్యాలకు



సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే 1908 కు అందించగలరు.యువత చెడు దారుల్లో వెల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ, చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై పాటలతో, నాటకాలతో, మాటలతో ప్రజలకు అర్థం అయ్యే విధంగా అవగాహాణ కల్పించడం జరుగుతుంది.నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 106 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని , ప్రజల లో చైతన్యం తీసుకొని రావడం మాత్రమే మా ప్రధాన కర్తవ్యం అని ప్రధానంగా సామాజిక అంశాలు, చట్టాలు, హక్కులపై చాలా మందికి అవగాహన కల్పించడం జరిగిందని, నూతన పద్ధతులతో ప్రజలలో కి వెలు తున్నారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు.ఈ కళాబృందం పర్యటనల వలన ప్రతీ గ్రామాలలో ఎంతో మార్పురావడం జరుగుతుంది. ఆన్లైన్ మోసాల గురించి కూడా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. సైబర్ నేరగాండ్ల బారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేస్తున్నారు.

# ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

ఈ-మెయిల్ ద్వారా సంప్రదించి ధృవీకరణ పత్రాలు పంపవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, హియరింగ్ ను పారదర్శకంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువు లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎడపల్లి, అక్టోబర్ 1 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండలంలోని ఎడపల్లి జైతాపూర్ జానకంపేట సహకార సంఘాలలో గురువారం ఆయా సహకార సంఘాల చైర్మన్ ల చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నిజామాబాదు జిల్లా కలెక్టర్, డీసీవో ఆదేశాల మేరకు నేడు మండలంలోని సహకార సంఘాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున ప్రకటించిన మద్దతు ధర ఎ గ్రేడ్ రూ.2461 అలాగే కామన్ సన్న రకానికి రూ. 2441 పొందాలని కోరారు. అలాగే 17 శాతం తేమ ఉండేటట్లు చూడాలన్నారు. రైతులు తొందరపడి బయట ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, సహకార సంఘం కార్యదర్శి రాజారాం, గ్రామ పెద్దలు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, నాయుడు పోతన్న, కేసరి రమణ గౌడ్, కట్కం సాయిలు, జాన్కంపేట్ గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, సహకార సంఘం కార్యదర్శి గంగారెడ్డి, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, సహకార సంఘం కార్యదర్శి కృష్ణ, ఆత్మ చైర్మన్ కృష్ణ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఐకెపి ఆధ్వర్యంలో..**

అలాగే మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజేందర్, సీసీలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.



# లో వోల్టేజీతో కాలుతున్న ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు

**ఉత్తునూర్ సబ్స్టేషన్ వద్ద రైతుల నిరసన..**

**విద్యుత్ సమస్య పరిష్కరించాలని డిమాండ్**

**సదాశివనగర్, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ సబ్స్టేషన్ పరిధిలో నెలకొన్న లో వోల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా (పి.టి. ఆర్) ట్రాన్స్ఫార్మర్ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసినప్పటికీ కనెక్షన్ ఇవ్వక పనిచేయకపోవడంతో లో వోల్టేజ్ సమస్య ఏర్పడిందని రైతులు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉత్తునూర్ సబ్స్టేషన్ వద్ద రైతులు నిరసన చేపట్టారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లో వోల్టేజీ ఏర్పడటంతో మోటార్లు పనిచేయక పోవడంతో పాటు విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని రైతులు తెలిపారు. మోటార్లు కాలిపోవడంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని, పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించడం లేదని రైతులు ఆరోపించారు. లో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# ఇండ్ల కేటాయింపులో బీసీలకు న్యాయం జరగలేదు.

**- ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్**

ఆర్మూర్,అక్టోబర్ 1(జనంసాక్షి):
డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో లక్కీ డ్రా ద్వారా బీసీలకు న్యాయం జరగలేదని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని వారి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.అధిక సంఖ్యలో ఉన్న బీసీలకే న్యాయం చేయకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని,పాలకులను ప్రశ్నించారు.అర్హులైన కొందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించక పోవడానికి కారణాలు,లబ్ధిదారుల ఎంపికకు తీసుకున్న ప్రాధాన్యత ఏమిటని అడిగారు. లబ్ధిదారుల ఎంపిక కోసం వెరిఫికేషన్ సరైన పద్ధతిలోనే జరిగిందా అని ప్రశ్నించారు?. ఇకనైనా ప్రజా ప్రతినిధులు,పాలకులు మేలుకొని బీసీలకు న్యాయం చేయాలన్నారు.అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యమిస్తామని చెప్పుకొస్తే ఆ మాటను దాటవేయడం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనే తెలిసిపోతుందన్నారు.అందరిలాగే బీసీలకు కూడా దామాషా ప్రకారం సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలే సరైన బుద్ధి చెబుతారని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,నూకల శేఖర్,కాకతీయ శ్రీను,టైలర్ వినోద్, బ్యాంకు నవీన్, కర్తన్ నవీన్, ధర్మవీర్,సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.






# సొంత డబ్బులతో వృద్ధాశ్రమాలు నిర్వహించడం అభినందనీయం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నీలిమ ముద్దసాని**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 జనం సాక్షి:**
ప్రస్తుతం సమాజంలో తాను బ్రతికిందే గొప్ప అనుకునే ఈ రోజులలో సొంత డబ్బులు వెచ్చించి నిరాశ్రయులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించడం గొప్ప విషయం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నీలిమ ముద్దసాని అన్నారు. గురువారంప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగానిజామాబాద్ నగరంలోని బి? ర్గం గ్రామం మొగుపల్ మండల్ లో ఉన్న " సాయి గంగా వృద్ధాశ్రమము" కలదు. ఈ యొక్క ఆశ్రమమును భూమా రెడ్డి కన్వెన్షన్ చైర్మన్ భూమా రెడ్డి చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించి ఈ ఆశ్రమము ద్వారా దాదాపు 20 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. వృద్ధులకు జీవనాధారం లేక "సాయి గంగా శరణాలయం" ద్వారా భూమా రెడ్డి ఆశ్రయమిచ్చి వారి యొక్క మంచి చెడులను ఆరోగ్య పరిస్థితులను చూడడం జరుగుతుంది. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఈ యొక్క ఆశ్రమాన్ని సందర్శించారు. అందులో ఉన్న వృద్ధులకు వారి పట్ల సానుభూతితో సీనియర్ సిటిజన్ డే సందర్భంగా అందులో ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ కి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పిలుపుమేరకు,డాక్టర్ అంకం గణేష్, ఆర్థోపెడిక్ సర్జన్, అంకం హాస్పిటల్ నిజామాబాద్.డాక్టర్ సుదీప్. ఫ్యామిలీ ఫిజీషియన్ అండ్ డయాబెటిస్ స్పెషలిస్ట్, డా.మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీ సెంటర్ నిజామాబాద్ వారు ఈ యొక్క వైద్య శిబిరం ద్వారా వారి సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో భూమా రెడ్డి,సాయి గంగ శరణాలయం వృద్ధాశ్రమం చైర్మన్. బోర్గం ( పి ) వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు వస్తే అత్యంత ప్రాధాన్యతతో సేవలందించాలి

- డీసీపీ రామ్‌రెడ్డి
- అనాథ వృద్ధులను ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించాలి
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న డీసీపీ




పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) : సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు ఏదైనా పనిమీద వచ్చినప్పుడు వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్ల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112కు లేదా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి తెలంగాణలో పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు పెద్దపల్లి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని డీసీపీ తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లాలో ఇలాంటి రెండు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని డీసీపీ తెలిపారు. వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. మన తల్లిదండ్రులను ప్రేమగా, గౌరవంగా చూసే విధానం పిల్లలపై కూడా ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధంగా తమను గౌరవించేలా కుటుంబంలో మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. వృద్ధులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని డీసీపీ కోరారు. సుల్తానాబాద్‌లో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులో ఉందని తెలిపారు.



బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి..

# భవిష్యత్తును కాపాడుకోండి

- విద్యార్థులకు మత్తు పదార్థాలపై పెద్దపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అవగాహన

పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) : రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జోన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ విభాగం సంయుక్తంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి,పొగాకు ఉత్పత్తులు తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య,మానసిక, సామాజిక దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి ఆకర్షితులై తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు విద్యపై,తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జె.లక్ష్మణ్‌రావు, పెద్దపల్లి టౌన్ ఎస్ఐ,ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, రామగుండం నార్కోటిక్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు....

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అక్టోబరు 2న నిరసన.





పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు అక్టోబరు 2న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'డిమాండ్స్ డే'లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు మల్లవర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పెద్దపల్లిలోని గాంధీ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని బెంగళూరులో ఇటీవల జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిరసనకు పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని, ప్రస్తుత మీడియా పరిస్థితులపై సమగ్ర సమీక్ష కోసం కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం, 1958 నాటి వేతనాల చట్టాల స్థానంలో కొత్త లేబర్ కోడ్‌లు రావడంతో జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన పని పరిస్థితులు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు బలహీనపడ్డాయని పేర్కొన్నారు. జర్నలిస్టులకు గతంలో ఉన్న ప్రత్యేక చట్టపరమైన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. మజీతియా వేతన మండలి ఏర్పాటై దాదాపు రెండు దశాబ్దాలు కావడంతో పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సిబ్బందికి వర్తించేలా కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. యూనియన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## 4న జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

సుల్తానాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి) : ఆసిఫాబాద్ జిల్లాలో అక్టోబర్ 11వ తేదీ నుంచి నిర్వహించనున్న 12వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అథ్లె టిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. అండర్ 10, 12, బాలబాలికలకు నిర్వహించ నున్న పోటీల్లో అర్హులైన క్రీడాకారులు అర్హత ధ్రువ పత్రాలతో రిపోర్ట్‌చేయాలని కోరారు.

- జూనియర్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపికలు :

హైదరాబాద్లో నవంబర్ 14 నుంచి 16వరకు నిర్వ హించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటల నుండి అర్హత పత్రాలతో రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాల కొరకు తాండ్ర ప్రణయ్ సెల్ నంబర్ 9618336976ను సంప్రదించాలని కోరారు.

# రాజకీయాలకు వన్నెతెచ్చింది బిరుదు రాజమల్లు

- రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర. నిత్యం ప్రజాసేవకే అంకితం - ఆదర్శంగా బిరుదు రాజమల్లు కుటుంబం. బీసీ నేతగా మంచి గుర్తింపు - బిరుదు కుటుంబానికి న్యాయం చేశా - బిరుదు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి - 76వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు

సుల్తానాబాద్,అక్టోబర్ 01(జనంసాక్షి) : రాజకీయాలలో నైతిక విలువలకు పాటుపడ్డది బిరుదు రాజమల్లేనని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గురువారం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు 75వ జయంతోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బిరుదు రాజమల్లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ బిరుదు రాజమల్లు బడుగు బలహీన వర్గాల నేతగా, కారోబార్ నుండి సర్పంచ్ ఎ లంబి చైర్మన్ ఎంపీపీ ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా పనిచేసి రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొని ఎంతో మందిని రాజకీయ నేతలుగా తయారు చేశారని కొనియాడారు. బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ నేతలుగా చలామణి అవుతున్నారంటే కేవలం ఒక్క బిరుదు రాజమల్లు చలువేనని స్పష్టం చేశారు. బిరుదు రాజమల్లు కుటుంబానికి ఋణపడి ఉంటానని స్పష్టం చేశారు.

**పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ. .**

బిరుదు రాజమల్లు 76వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సమత ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం బిరుదు రాజమల్లు ఘాటు వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావ్, ఎస్సై చంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, మున్సిపల్ మేనేజర్ అలీ మొహీన్, బిరుదు రాజమల్లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, కుమారులు శ్రీనివాస్, అనిల్, సంతోష్, కూతుర్లు స్వరూపారాణి, రత్నమాల, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాలప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజన్న, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్నాయక్ దామోదర్ రావు,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయి రి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, పెద్దన్న, మున్సిపల్ కాంగ్రెస్



అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, సయ్యద్ మసరత్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు ఉట్ల వర ప్రదీప్, తొ ట్రికొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, చింతల రాజు, గా దాసు మంజుల రవీందర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, కలువల శంకరమ్మ ఓదెలు, అమీరిశెట్టి శ్రావణి రాకేష్, ఈర్ల స్వరూప శేఖర్,అమిరిశెట్టి తిరుపతి, రాజలింగం, పన్నాల రామన్న, రిటైర్డ్ ఐపిఎస్ ఉప్పు తిరుపతి, శ్రీవాణి విద్యాసంస్థల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ శశాంక, దన్నాయక్ శ్రీనివాసరావు, బండారి కమలాకర్, నన్ను, సీనియర్ న్యాయవాది బాలకిషన్ ప్రసాద్, దూడం ప్రకాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, పెగడ పరుశరాములు,చిలుక రాజేశం,రఫీక్, పహీం,మోబిన్,కృష్ణ తో పాటు మియాపురం శ్రీనివాస్,బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులతో పాటు బిరుదు రాజమల్లు అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతమైన నెల రోజుల ప్రస్థానం

- 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం.. హాజరులో 15 శాతం పెరుగుదల
- 334 విద్యాసంస్థలకు నెల రోజులుగా నిరంతర సరఫరా




**మంథని, అక్టోబర్ 01, (జనంసాక్షి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజులకుపైగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. పెద్దపల్లి జిల్లా మంథనిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం గల షెడ్‌లో ఈ కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేశారు. 2026 ఆగస్టు 24న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఈ కిచెన్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ప్రతిరోజూ 17,244 మంది విద్యార్థులకు వేడి, రుచికరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందజేస్తు న్నారు. పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల్లో ఉన్న 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం 334 విద్యాసంస్థలకు ప్రతిరోజూ అల్పాహారం సరఫరా చేస్తున్నారు.

**నెల రోజులుగా నిరంతరాయ సేవలు**

కిచెన్ ప్రారంభమైన నాటి నుంచి నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ అల్పాహారాన్ని తయారు చేసి, ప్రత్యేక వాహనాల ద్వారా విద్యాసంస్థలకు స కాలంలో చేరవేస్తున్నారు. పరిశుభ్రమైన వాతా వరణంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఆహారాన్ని సిద్ధం చేసి, విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయానికి ముందుగానే అందేలా సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తు న్నారు. పెద్దఎత్తున అల్పాహారం తయారీ, ప్యాకింగ్, పంపిణీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ కిచెన్ సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారు.

**విద్యార్థుల హాజరులో గణనీయమైన పెరుగుదల**

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలు తర్వాత విద్యార్థుల హాజరులో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఉదయాన్నే పోషకాహార అల్పాహారం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవుతుండగా, సగటు హాజరు దాదాపు 15 శాతం మేర పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లో ఉత్సాహం, తరగతుల పట్ల ఆసక్తి, ఏకాగ్రత కూడా పెరిగినట్లు ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు.

**8 మండలాల్లో 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం**

పెద్దపల్లి - 4,896
మంథని- 1,899
ఓదెల - 1,605
శ్రీరాంపూర్ - 1,828
కమాన్‌పూర్ - 1,231
ముత్తారం -1,231
రామగిరి - 1,872
సుల్తానాబాద్ - 2,682

**మొత్తం -17,244 మంది విద్యార్థులు**

వైవిధ్యమైన పోషకాహార మెనూ

విద్యార్థులకు వారంలో వివిధ రకాల అల్పాహారాన్ని అందిస్తున్నారు.
డే 1 - ఇడ్లీ - సాంబార్
డే 2 - పూరీ - ఆలూ కుర్మా
డే 3 - దోస - చట్నీ
డే 4 - ఉప్మా - చట్నీ
డే 5- మిల్లెట్ ఇడ్లీ - సాంబార్
డే 6 - బోండా - చట్నీ

విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి తోడ్పాటు



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, పోషక స్థితి మెరుగుపడటంతో పాటు, పాఠశాలలో చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోంది. మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజుల ప్రస్థానాన్ని పూర్తి చేసుకొని ప్రతిరోజూ 17,244 మంది విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందిస్తోంది. 334 విద్యాసంస్థలకు నిరంతరంగా సేవలందించడమే కాకుండా, విద్యార్థుల హాజరులో 15 శాతం పెరుగుదలను నమోదు చేయడం ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్యా ప్రగతికి మద్దతుగా కొనసాగుతున్న ఈ సేవలు భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో, నాణ్యతతో నిరంతరాయంగా కొనసాగి మరింత మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుకుంటున్నారు.

# అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ డే "ఔరిలయ ది గోల్డెన్ బిగిన్నింగ్ " వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ "ఔరిలయ ది గోల్డెన్ బిగిన్నింగ్ " పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ ఒస్ట్ టూ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. డి. హరికాంత్ ముఖ్య అతిథిగా, విరజీ జూనియర్ కళాశాల చైర్మన్ జె. ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం స్వాగతం నృత్యాలతో లాంఛనం గా వేడుకలను ప్రారంభించారు. ముఖ్య అతిథి డా. డి. హరికాంత్ మాట్లాడుతూ, డిగ్రీ అంటే కేవలం పట్టా పొందడం మాత్రమే కాదని, మంచి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థినులు తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని తెలిపారు. జె. ప్రభాకర్ మాట్లాడుతూ, విద్య ఎంతో విలువైనదని, చదువుకునే అవకాశాన్ని కల్పించిన తల్లిదండ్రులు, గురువుల పట్ల కృతజ్ఞతతో ఉండాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక మహిళ ఉన్నత విద్యావంతు రాలైతే, ఆ కుటుంబంలోని తదుపరి తరాలు కూడా విద్యావంతులుగా ఎదుగుతాయని అన్నారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్, సోషల్ మీడియా, క్రీడలు, సృజనాత్మకత, ఇతర ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించు కోవాలని విద్యార్థినులకు సూచించారు. అలాగే చదువుతో పాటు చిన్న వ్యాపార ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, భవిష్యత్తులో విద్యార్థినులు కేవలం జాబ్ సీకర్స్ కాకుండా జాబ్ గివెర్స్ ఎదగాలని ఆకాంక్షించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన నృత్యా లు, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహు మతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. "ఔరిల య ది గోల్డెన్ బిగిన్నింగ్ " వేడుకలు నూతన విద్యార్థినుల కళాశాల జీవితానికి ఉత్సాహ భరితమైన ప్రారంభాన్ని అందించాయి. ఈ కార్య క్రమంలో డా. డి. హరికాంత్ , వి. రవీందర్ రెడ్డి, జె. ప్రభాకర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఆత్మ పిడి తిరుమల ప్రసాద్

**బోధన్, అక్టోబర్ 1 ( జనంసాక్షి ) :** ఆత్మ ఆధ్వర్యంలో అందించే వ్యవసాయ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ పిడి తిరుమల ప్రసాద్ కోరారు. గురువారం బోధన్ రైతు వేదికలో డివిజన్ స్థాయిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ( ఆత్మ) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పీడీ ఆత్మ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, ఆత్మ ఆధ్వర్యంలోని రైతులకు సంబంధించిన వ్యవసాయ పథకాల గురించి, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత సమాచారం గురించి ఆత్మ సభ్యులకు , వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు తెలియజేయడం జరిగింది.. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ వక్కలపూడి శ్రీనివాస్, ఏడిఏ శ్రీనివాస్, బోధన్ మండల వ్యవసాయ శాఖ అధికారి సంతోష్, ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్, నవీన్ మరియు బోధన్ డివిజన్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించాలి

## - తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :** ఎస్ఐఆర్-2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సీఈఓ సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.ఫారం-6 డిక్లరేషన్ తప్పనిసరి.కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు.ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లు గంగయ్య,సురేష్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరెండెంట్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగ పిల్లల సౌకర్యార్థం 80 వేల రూపాయల రేకుల షెడ్డు నిర్మాణం

**జమ్మికుంట, అక్టోబర్ 01 (జనం సాక్షి):**
జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధార్మిక జిల్లా ఉపాధ్యక్షులు,జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు,రామసాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బచ్చు శివకుమార్,ప్రేమలత దంపతుల ఏకైక కుమారుడు రాకేష్,శృతి దంపతుల కుమార్తె నక్షత్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే 80 వేల రూపాయల విలువ గల రేకుల షెడ్డును నిర్మించి గురువారం ప్రారంభించారు.ఇట్టి రేకుల షెడ్డు దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాలుగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములు, శాంత దేవి అన్నారు. అనంతరం బచ్చు శివకుమార్ కుటుంబానికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్,టంగుటూరి రాజ్ కుమార్,గర్రెపల్లి వెంకన్న,గర్రెపల్లి దయానందం ,ముక్కా శివప్రసాద్, లక్ష్మీ జిరాక్స్ రమేష్,ప్రముఖ వ్యాపారి కొమరవెల్లి జగదీశ్వర్ దంపతులు,వాసవి క్లబ్ రమేష్, అయితే విజయ్ కుమార్, వాసవి క్లబ్ మెంబర్స్, నిత్య యోగ టీమ్ మెంబర్స్, ఆశ్రమ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమం

పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్, రోడ్ సేఫ్టీ, ఇండియన్ ఆర్మీలో చేరే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం, రహదారి భద్రతా నియమాలు మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఉన్న అవకాశాలు, అర్హతలు, యువతకు అందుబాటులో ఉన్న వివిధ కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకట్ రెడ్డి మాజీ సైనికులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ సైనికులు మరియు అంతర్జాతీయ పర్వతారోహకులు లెంకల మహిపాల్ రెడ్డి,కళాశాల లెక్చరర్లు మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సహకార సంఘం ఆధ్వర్యంలో
# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**పిట్లం అక్టోబర్ 01 (జనంసాక్షి)**
పిట్లం మండల పరిధిలోని తిమ్మానగర్, చిల్లర్గి, కారేగాం, చిన్న కోడప్గల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ 2026-2027 (వానకాలం) కి సంబంధించిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పిఏసిఎస్ చైర్మన్లు తెలిపారు. రైతులు అరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరను కొనుగోలు చేయుటకు అన్ని రకాలుగా సిద్ధం చేశారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్ రకానికి మద్దతు ధర 2461 సాధారణ రకం 2441 మద్దతు ధరతో పాటు 7 రకాల వరి సన్నాలకు క్వింటాలి కి 500 రూపాయలు బోనస్ అందించనున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమశాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులను దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీ డైరెక్టర్లు, సెక్రెటరీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

**మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు**



**కమాన్పూర్, అక్టోబర్ 01, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించేందుకు జూలపల్లి గ్రామ ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, కమాన్పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెబెల్ రాజ్ కుమార్ గురువారం హైదరాబాద్లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూలపల్లి గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై మంత్రికి వివరించి వినతి పత్రం అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రిని కోరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



## టీబీపై అప్రమత్తం.. పెద్దవాల్గోట్లో ఎక్స్‌రే క్యాంపు

**సిరికొండ అక్టోబర్ 1 (జనం సాక్షి ):**
టీబీ ముక్త్ భారత్ అభియాన్ (ఎంబిఎం)లో భాగంగా పెద్దవాల్గోట్ గ్రామంలో గురువారం ప్రత్యేక ఎక్స్‌రే క్యాంపు నిర్వహించారు. టీబీ ముప్పు ఎక్కువగా ఉన్న వల్నరబుల్ గ్రూపులను గుర్తించి వారికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వారు, షుగర్, బీపీ ఉన్నవారు, గతంలో టీబీ చికిత్స తీసుకుని మధ్యలోనే చికిత్స నిలిపివేసినవారు తదితరులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్, డాక్టర్ ప్రణవి, ఎంఎల్‌హెచ్‌పీలు డాక్టర్ భారతి, అనిల్, ఉష, టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధి సయ్యద్ సాయిద్, సూపర్‌వైజర్ నిర్మల, టీబీ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎం విజయ, రేడియోగ్రాఫర్లు రవికాంత్, అశోక్, ప్రశాంత్, ఆశా కార్యకర్తలు సుజాత, రాజాగంగు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ ఆధ్వర్యంలో
## అనంతుల రాజుకు ఘన సన్మానం

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి), అక్టోబర్ 1:**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన అనంతుల రాజును గురువారం వాకర్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతుల రాజును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న అనంతుల రాజును రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గుర్తించి రాష్ట్ర నాయకత్వంలో బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు.తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ పలువురి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, వర్ధినేని సుధాకర్ రావు, వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ శనిగరం తిరుపతి, ఆర్జీ-2 ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఆకుల రాజయ్య, కాంట్రాక్టర్ ఎండి అన్వర్, బీఎంఎస్ సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు సారంగపాణి, సజ్జు, గోపాలరావు, రాజు, సూర్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయదు

## ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి ఆర్ శివప్రసాద్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 జనంసాక్షి:**
బిజెపి పార్టీ అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయదని ఆయన ఆశయ సాధనలకు ఎల్లవేళల కృషి చేస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్ శివప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా గౌరవిస్తుంది. అమర్ ప్రసాద్ అనే వ్యక్తి రాసిన పుస్తకాన్ని బీజేపీకి ఆపాదించడం అత్యంత శోచనీయం.బీజేపీ ఏనాడూ బాబాసాహెబ్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయదు. వివాదాస్పద పుస్తకం రాసిన ఆ వ్యక్తిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.కొందరు వ్యక్తులు తెరవెనుక ఉండి బీజేపీని బద్నాం చేయడానికే ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారు. దళిత సమాజాన్ని బీజేపీకి దూరం చేయాలని, హిందూ సమాజంలో చీలికలు తీసుకురావాలని వారు పన్నుతున్న కుట్రలను బీజేపీ ఎప్పటికీ సాగనివ్వదు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఒక సామాన్య చాయ్‌వాలా, ఓ బీసీ బిడ్డ అయిన నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాగలిగారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ నడయాడిన పవిత్ర ప్రదేశాలను 'పంచ తీర్థాలు'గా అభివృద్ధి చేస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదు, ఆయన దేశ ప్రజలందరి ఆస్తి అని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం,ప్రధాన కార్యదర్శులు జి. నాగభూషణం, పులి యోగేందర్, ఉపాధ్యక్షులు ఎడ్ల బాలకృష్ణ, మురళీకృష్ణ, నాయకులు పవార్ సాయినాథ్, రాహుల్, అఖిలేష్, బుడ్డా సృజన్, దయా ప్రవీణ్, శంకర్, వినోద్, శ్రీనివాస్, మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్--రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సేవలందించిన

**- కే.రాజగోపాల్ ను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారులు**



**పెద్దపల్లి,అక్టోబర్ 01(జనంసాక్షి) :**
అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి కావేటి రాజగోపాల్ ను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారులు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి,జిల్లా వైద్యాధికారి పవిత్ర డి ఆర్ డి ఏ అధికారిని కాళిందిని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్,పరిపాలనాధికారి సి బండ ప్రకాష్ ,ఏ డీ కృష్ణమూర్తి జిల్లా స్త్రీ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు కొట్టే రాజయ్య,స్వర్ణలత,పి టి స్వామి, పాల్గొన్నారు.



# స్కూల్ యూనిఫాం క్వాలిటీపై విజిలెన్స్ తనిఖీ

**కమాన్ పూర్, అక్టోబర్ 01, ( జనంసాక్షి ) :**
సెర్ప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ యూనిఫాంల నాణ్యత పరిశీలనలో భాగంగా గురువారం విజిలెన్స్ టీం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల యూనిఫాంలు ఎలా కుట్టారు, కుట్టు నాణ్యత, కొలతలు, వినియోగిస్తున్న వస్త్రం తదితర అంశాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. యూనిఫాంలు నాణ్యతగా బాగున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మరింత మెరుగ్గా కుట్టేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం సెర్ప్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆదివరాహ టైలరింగ్ సెంటర్ ను బృందం సందర్శించింది. సెంటర్ లో యూనిఫాం కుట్టు ప్రక్రియ, రికార్డులు, మహిళలకు కల్పిస్తున్న ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, జేపీఈ నాగేష్, డీపీఎం సంజయ్ కుమార్, ఏపీఎం పద్మ, సీసీ బిక్షపతి, టైలరింగ్ సెంటర్ సభ్యులు పిట్టల పద్మ, సరోజన, మల్లేశ్వరి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

## విద్యా సేవల్లో విశిష్ట ప్రతిభకు అభినందనలు

**గంభీరావుపేట, అక్టోబర్ 1 జనం సాక్షి;**
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గంభీరావుపేటకు చెందిన హిందీ ఉపాధ్యాయులు కొండం శ్రీకాంత్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై పురస్కారానికి అర్హత సాధించిన సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. విద్యా బోధనలో విశిష్ట ప్రతిభ కనబరుస్తూ విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని పురస్కార గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.





# పేరపల్లిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**కమాన్ పూర్, అక్టోబర్ 01, (జనంసాక్షి) :**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన 100 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ బొంగోని సదయ్య గురువారం ప్రారంభించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ పనులను దగ్గరుండి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని రైతుల లో-వోల్టేజ్ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారన్నారు. దీంతో విద్యుత్ సమస్య తీరి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సమస్యను పరిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి కృషి చేసిన అధికారులకు సర్పంచ్, స్థానిక రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



**చొప్పదండి, అక్టోబర్ 1 (జనం సాక్షి):**
మొక్కలను నాటి వదిలేయడమే కాకుండా వాటిని సంరక్షించడం అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్ ,సింగిల్ విండో చైర్మన్ విప్ప శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు. పట్టణంలోని 14 వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస- గంగయ్య గౌడ్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత - శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ నిధుల నుండి ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటర్ ను ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి,చిల్ల అర్చన శ్రవణ్, కొత్త సుమలత గంగారెడ్డి, జిట్ట మంగ కుమార్,వడ్లూరి అనుష శ్యామ్ సుందర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే చందు నాయకులు గుర్రం రమేష్ బొడిగే తిరుపతి దూస రవి ,మెరుగు లచ్చయ్య మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ యోగాలో తెలంగాణకు పతకాలే లక్ష్యం

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 01, (జనంసాక్షి)**
రాజస్థాన్‌లోని జైపూర్‌లో అక్టోబర్ 3 నుంచి 6వ తేదీ వరకు జరగనున్న 51వ జాతీయ స్థాయి జూనియర్స్, సబ్ జూనియర్స్ యోగా ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు అధిక సంఖ్యలో పతకాలు సాధించాలని రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ఆకాంక్షించారు.జాతీయ పోటీల్లో పాల్గొనే 40 మంది సభ్యులతో కూడిన తెలంగాణ జట్టు గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి జైపూర్‌కు బయలుదేరింది. తెలంగాణ యోగా అసోసియేషన్ తరఫున క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, రిఫరీలకు ట్రాక్ సూట్లు అందజేశారు. వరంగల్ యోగా అసోసియేషన్ అధ్యక్షుడు బొలిశెట్టి కమలాకర్, కార్యదర్శి పి.రవీందర్ జట్టు సభ్యులకు రిఫ్రెష్‌మెంట్లు అందించారు.క్రీడాకారులను తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు జాల మనోహర్‌తో పాటు వివిధ జిల్లాల యోగా అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు. తెలంగాణను పతకాల పట్టికలో ముందంజలో నిలపాలని వారు క్రీడాకారులకు సూచించారు.

# ప్రత్యేక విద్యా అతిథి ఉపాధ్యాయుల నియామకం

## అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**గంభీరావుపేట అక్టోబర్ 01 జనం సాక్షి:**
ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించేందుకు ప్రత్యేక విద్యా అతిథి ఉపాధ్యాయుల నియామకం చేపట్టనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీలత తెలిపారు. డిగ్రీతో పాటు ప్రత్యేక విద్యలో బి.ఎడ్ పాటు ప్రత్యేక విద్యలో ఏడాది డిప్లొమా, లేదా ప్రత్యేక విద్యలో పీజీ ప్రొఫెషనల్ డిప్లొమా ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ నియామకం నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు ఐదు నెలల పాటు తాత్కాలిక ప్రాతిపదికన ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ వరకు దమ్మన్నపేట పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.




# ఓసీపీ-3లో 'సి' షిఫ్ట్ పిట్ పరిచయ కార్యక్రమం



యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి)అక్టోబర్ 1:
సింగరేణి రామగుండం-2 ఏరియా ఓసీపీ-3లో 'సి' షిఫ్ట్ పిట్ పరిచయ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓసీపీ-3 మేనేజర్ సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆర్జీ-2 బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు మాట్లాడుతూ ఓసీపీ-3 క్వారీలోని హాలేజ్ రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. హెచ్ఈఎంఎం యంత్రాలకు అవసరమైన స్పేర్స్‌ను సమకూర్చి, పెండింగ్‌లో ఉన్న మరమ్మతులను పూర్తిచేయాలని సూచించారు. యంత్రాలు, రవాణా వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఓసీపీ-3లో బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచేందుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు.
కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం, ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్, ఆవుల రవికుమార్, పిట్ సెక్రటరీ మోటపలుకుల మహేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు అలివెల్లి శ్రీనివాస్ రెడ్డి, సాదరి రమేష్, షిఫ్ట్ ఇన్‌చార్జ్ కైత సతీష్, అసిస్టెంట్ షిఫ్ట్ ఇన్‌చార్జ చింతల మురళి, 100 టన్ ఇన్‌చార్జ్ పిడుగు వెంకటేష్, 60 టన్ ఇన్‌చార్జ్ కొయ్యడ వేణు, 15 క్యూబిక్ షవల్స్ ఇన్‌చార్జ్ గొట్టె రమేష్, 5 క్యూబిక్ ఇన్‌చార్జ్ జెంబర్తి మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే ట్రిప్‌మెన్ ఇన్‌చార్జ్ కంప రమేష్, కేబుల్ బాయ్ ఇన్‌చార్జ్ కారుపాకల తిరుపతి, మీడియా ఇన్‌చార్జ్ గోలి రాజశేఖర్, ఓసీపీ-3 మీడియా ఇన్‌చార్జ్ కారంగుల వెంకటస్వామి, లోడర్ ఇన్‌చార్జ్ దేవునిపల్లి సదయ్య, వాటర్ ట్యాంకర్ ఇన్‌చార్జ్ ఎరుకొండ శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ సభ్యులు ఈ. పోచన్న, జి. రమేష్, మూడు షిఫ్టుల డ్రిల్ ఇన్‌చార్జ్ ఇమ్రాన్ పాషా, మైన్స్ కమిటీ సభ్యుడు రావుల రాంప్రసాద్, అసిస్టెంట్ కేబుల్ బాయ్ ఇన్‌చార్జ్ ఏట్టబోయిన రాయలింగు, జనరల్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ పుల్ల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, హజార్డ్ కమిటీ సభ్యుడు బియ్యబాని పాషా, డ్రిల్ ఇన్‌చార్జ్ అనుము కిషన్, జూపాక కుమారస్వామి, ఏ. రంజిత్ రెడ్డి, కే. జితేందర్, క్యాంటీన్ కమిటీ సభ్యుడు పి.వి. రెడ్డి, టెంపుల్ కమిటీ సభ్యుడు పొనగంటి రాజయ్య, ఏఈ ఆపరేషన్ ఇన్‌చార్జ్ రాఘవరెడ్డి, యూసఫ్, వెంకట ప్రసాద్, డెలిగేట్లు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా దాండియా - బతుకమ్మ వేడుకలు

**◆యువత దాండియా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు ◆ బతుకమ్మ రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు**

**◆అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత - విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ , దాండియా అని బతుకమ్మను రాష్ట్ర పండుగగా పరిగణించడం జరిగిందని అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత - విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వారి సతీమణి డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డి లతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మైదానంలో బతుకమ్మ , దాండియా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బతుకమ్మను పూజించినట్లయితే ప్రకృతిని కొలిచినట్లే అని వారు అభిప్రాయపడ్డారు. ఈ పండుగ చాలా ఉత్సాహవంతమైనదని, పల్లెల్లో ఈ పండుగకు నేటికీ తరగని వైభవం ఉన్నదని ప్రధానంగా వారు పాడే బతుకమ్మ పాటలు, చేసే కోలాట విధానం, తెలంగాణ ప్రజల జీవన ప్రతిబింబం అని రంగురంగుల స్థానిక పూలతో బతుకమ్మను అందంగా పేర్చుతారని, మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మను ఆడుకుంటారని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ ఈ వేడుకలు నిచుకోవడం జరిగింది. ఈ వేడుకల సందర్భంగా



చాలా ఆకర్షణీయమైన బతుకమ్మలను వివిధ అంశాల మీద ఏర్పాటు చేశారు. వివిధ ఆకర్షణనీయమైనా పాటలపై దాండియా చేశారు. తల్లిదండ్రుల సైతం చక్కటి కోలాటంతో వేడుకలకు వన్నె తెచ్చారు. విద్యుత్ కాంతుల నడుమ తెలంగాణ రాష్ట్ర పండుగను చాలా వైభవంగా నిర్వహించడం చాలా గొప్ప విషయమని తల్లిదండ్రులు కొనియాడారు. వేడుకలు లో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ఆకాశంలో ఆశల హరివిల్లు, రమణి బిందాల, ఓరుగల్లు పిల్ల, కమ్మని నీ ప్రేమలేఖలే, జాబురాత్రి, అందమైన ప్రేమ రాణి, మాటేరాని చిన్నదాని తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ అల్ఫోర్స్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబానికి జీవన్‌రెడ్డి పరామర్శ

**రాజారాంరెడ్డి మృతికి సంతాపం.. కుటుంబ సభ్యులకు ధైర్యం**

**మల్లారెడ్డిపేట, అక్టోబర్ 1 (జనం సాక్షి):** మల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బిచ్చల రాజారాంరెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి గురువారం మల్లారెడ్డిపేటకు చేరుకుని రాజారాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,మల్లారెడ్డిపేట సర్పంచ్ మహేష్ యాదవ్, ఉప సర్పంచ్ మెతుకు బాబు తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు రాజేందర్, హన్మండ్లు, నాయకులు సోమరాపు సాగర్, మంద రవి, బండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో రోడ్డు విస్తరణ బాధితుల రిలే నిరాహార దీక్ష..

**రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..**

చిగురుమామిడి అక్టోబర్ 01(జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో బాగా ఇండ్లు కోల్పోతున్న బాధితులు గురువారం రిలే నిరాహార దీక్షలకు దిగారు.రహదారి విస్తరణలో భాగంగా తాము ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బాధితులు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఫోర్ లైన్ నిర్మాణంతో గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 300కుటుంబాలు ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి కట్టుకున్న ఇండ్లు కూల్చివేస్తే, తాము,తమ కుటుంబాలు రోడ్డు పాలు అవుతామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇండ్లు కూల్చివేతకు గురవుతున్న బాధితులందరికీ ప్రభుత్వం వెంటనే సముచితమైన నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఒకవేళ ప్రభుత్వం పరిహారం చెల్లించలేని పక్షంలో,ప్రత్యామ్నాయంగా గ్రామం వెలుపల నుండి బైపాస్ రోడ్డు నిర్మించి తగిన న్యాయం చేయాలని కోరారు.దీక్షా శిబిరంలో బాధితులు నాలుగు వరుసల రహదారి ఊర్లో నుండి వద్దు - బైపాస్ నుండి ముద్దు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేసే వరకు ఆందోళనలు విరమించేది లేదని స్పష్టం చేశారు.నిరాహార దీక్ష చేస్తున్న బాధితులకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,మాజీఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్,గ్రామ శాఖ కన్వీనర్ కాశబోయిన రాజు యాదవ్,శ్యామకూర సంపత్ రెడ్డి,నిలిగొండ దశరథం తమ మద్దతు తెలిపారు. బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాకే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ నిరాహార దీక్షలో కార్యక్రమంలో ఉల్లెంగుల తిరుపతి,బాలరాజు,గుగ్గిళ్ళ వేణుమాధవ్,రాజిరెడ్డి, అంజయ్య, తిరుపతి, వెన్నయ్య,వెంకటి,లక్ష్మీ, రవీందర్,స్వర్ణ,కనకవ్వ, రజిత,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు,బాధితులు పాల్గొన్నారు






## రక్తదాతలకు ఘన సన్మానం అవార్డులు ప్రదానం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 01, ( జనం సాక్షి)**

కరీంనగర్: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఘనంగా సన్మానించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అత్యవసర పరిస్థితుల్లో నిస్వార్థంగా పలుమార్లు రక్తదానం చేసిన దాతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత 2026' జిల్లాస్థాయి అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటంలో రక్తదాతలు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొంటూ,సమాజానికి ఆసరా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం. రవిచందర్,ఎస్. నిఖిల్, పి. సంతోష్,ఎస్.అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 జనం సాక్షి:**



నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా గురువారం బాధ్యతలు చేపట్టారు.



## కవిత సమక్షంలో సయ్యద్ సాదిక్ 'టిఆర్ఎస్' గూటికి

**50 మంది అనుచరులతో కవిత సమక్షంలో పార్టీలో చేరిక**

**గంభీరావుపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి):** గంభీరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ రాష్ట్ర నాయకుడు సయ్యద్ సాదిక్ తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీలో చేరారు. గురువారం జిల్లా అధ్యక్షురాలు సుమలత శర్మ, మండల అధ్యక్షుడు కూర సురేష్, ఆధ్వర్యంలో టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కవిత పార్టీ కండువా కప్పి సాదిక్‌తో పాటు ఆయన అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో 23 ఏళ్లపాటు బీఆర్ఎస్‌లో పనిచేసిన సాదిక్ బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరినప్పటికీ అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కవిత పిలుపు, పార్టీ విధానాలకు ఆకర్షితుడై తిరిగి టీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. సాదిక్‌తో పాటు సుమారు 50 మంది అనుచరులు పార్టీలో చేరారు. వారిలో అస్లాం ఖాన్, సమీఉద్దీన్, మక్బూల్ ఖాన్, ఏజాజ్, అరఫత్, సుఫియాన్, రాజు, విట్టల్, శంకర్, నారాయణ తదితరులు ఉన్నారు.

## అంజేయస్వామిని దర్శించుకున్న కలెక్టర్ సత్యప్రసాద్

**మల్యాల అక్టోబర్ 1 (జనంసాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఆలయ ఈవో కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్,ఆర్.ఐ తిరుపతి,సూపరింటెండెంట్ సునీల్,( పధాన అర్చకు చిరంజీవి స్వామి,ఇన్స్పెక్టర్ అశోక్,ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## ధర్మపురి భారతీయ జనతా పార్టీ యువ మోర్చా బిజెవైఎం పట్టణ అధ్యక్షులుగా మండలోజు సూరజ్ నియామకం



**ధర్మపురి జగిత్యాల జిల్లా అక్టోబర్01(జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు.. భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఈట్టిడి రాజు (శేఖర్ రెడ్డి) ఆదేశానుసారం ఈరోజు ధర్మపురి భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం పట్టణ అధ్యక్షునిగా మండలోజు సూరజ్ గారిని నియమించినట్టు ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ నియామాక పత్రం అందజేయడం జరిగింది.అలాగే..జగిత్యాల జిల్లా బిసి మోర్చా కార్యదర్శిగా పోతంశెట్టి శేఖర్ ని బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నమనేని వేణు ఆదేశానుసారం నియమించడం జరిగింది . వీరు రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ..ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్. జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిరుమందా సత్యనారాయణ సంఘీ మాధవ్,సినియర్ నాయకులు నరెడ్ల శంకర్,బీజేవైఎం జిల్లా నాయకులు సోమిశెట్టి శివ సాయి, జిల్లా ఎండోమెంట్ కో కన్వీనర్ కలకోట రాజు, పట్టణ ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, పట్టణ కార్యదర్శి ఠాగూర్ రాకేష్, పట్టణ కోశాధికారి సంఘీ రాజేష్, పాత నాగరాజు, మామిడిపల్లి రంజిత్ కుమార్ ,కట్కం వినయ్, ధర్మాపురి బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రమదానం

**ముస్తాబాద్ అక్టోబర్ 1( జనంసాక్షి)**



దేశవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో ఒకే రోజు, ఒకే గంటలో సామూహిక స్వచ్ఛత కార్యక్రమం పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ నిర్వహించడం. జరిగింది కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంప్రజాప్రతినిధులు తమ సంబంధిత లేదా వారికి నచ్చిన ప్రదేశాల్లో కార్యక్రమానికి నాయకత్వం వహించి, ప్రజలతో కలిసి శ్రమదానం చేశారు. అధికారులు ప్రజల భాగస్వామ్యంఅధికారులు, సిబ్బంది, స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రజలు కలిసి స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనా?నారు .పాఠశాలల భాగస్వామ్యం పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్వచ్ఛత శ్రమదానం, అవగాహన కార్యక్రమాలు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు, ఎంపీ ఓ వై, పంచాయతీ కార్యదర్శి, పంచాయతి పాలకవర్గం, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు, గ్రామ యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలి

### బీఎస్పీ నాయకుడు సతీష్



**రుద్రంగి, అక్టోబర్ 1 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రం లోని ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని బీఎస్పీ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎనగందుల సతీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు, మండల కేంద్రమైన రుద్రంగిలో కనీసం ప్రాథమిక వసతి అయిన టాయిలెట్ కూడా నిర్మించకపోవడం పాలకుల అలసత్వానికి అద్దం పడుతోందని విమర్శించారు. నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే వందలాది మంది ప్రజలు పబ్లిక్ టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బస్టాండ్ ఆవరణలో, ఇందిరా చౌక్, అంబేద్కర్ చౌరస్తా వద్ద పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే కు రుణపడి ఉంటాం

**చొప్పదండి, అక్టోబర్ 1(జనంసాక్షి):**
చొప్పదండి నియోజకవర్గంలోని తగురు మామిడి కుంట బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జీవితాంతం రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ పేర్కొన్నారు చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.చొప్పదండి నియోజకవర్గంలోని తోగురుమామిడికుంట బ్రిడ్జి నిర్మాణం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని దీంతో ఈ ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వర్షాకాలంలో మరింత అవస్థలు పడుతున్నారని ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి, వారి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, రూ. 80.20లక్షల వ్యయంతో తోగురుమామిడి కుంట బ్రిడ్జిని మంజూరు చేయించేందుకు కృషి చేసిన చొప్పదండి గౌరవ ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ చౌరస్తా వద్ద సంబరాలు చేసుకున్నారు.



## రత్నాపూర్ లో ఘనంగా గార్మి షరీఫ్ వేడుకలు

**రామగిరి జనం సాక్షి: 01 (జనంసాక్షి):**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం గార్మి షరీఫ్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం, హిందు సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. వేడుకలకు స్థానిక ప్రజలు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వచ్చిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గార్మి షరీఫ్ వేడుకలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచాయని నిర్వాహకులు పీఠాధిపతి సిద్ద శంకర్, ముజావర్, ఎండి.రహీం, ఎండి.ఫజల్, ధర్ముల సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవలిక-ప్రశాంత్, స్థానిక నాయకులు కొండు అంజన్న, పబ్బ మొగిలి, సందవేన కుమార్, భక్తులు కండె కిష్టయ్య, కెక్కర్ల రాములు, మన్నాల వెంకటేష్, ఉడుత అనీల్, బెజ్జాల రాజేందర్, ధర్ముల రాజయ్య, కెక్కర్ల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 1 (జనంసాక్షి):**
కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన గొట్టె శ్రీపతి (48) ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీపతి గత నెల 28వ తేదీ ఉదయం సుమారు 8:50 గంటల సమయంలో తన హోండా యాక్టివా ద్విచక్ర వాహనం (టీఎస్ 02 ఈయూ 1428)పై ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి కోర్టు చౌరస్తా వైపు వెళ్తున్నారు. విజేత మార్ట్ ఎదురుగా ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపానికి చేరుకోగానే వెనుక నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఆర్టీసీ బస్సు (టీఎస్ 21 జెడ్ 0128) ఆయన వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కిందపడిపోయిన శ్రీపతి ఎడమ కాలికి, కుడివైపు తుంటి భాగంలో తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో, వారు 108 అంబులెన్స్‌లో ఆయనను కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.అతివేగంగా, అజాగ్రత్తగా బస్సు నడిపి ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు.

### మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడిపెల్లి శీను

**మంథని, అక్టోబర్ 01, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో గడిపెల్లి శీను ఘన విజయం సాధించారు. అధ్యక్ష పదవికి గురువారం జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి ఎం.డి. ఏజాజ్ పై 51 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఆటో కార్మికులు, అసోసియేషన్ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. పూలమాలలు వేసి శీనును ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం గడిపెల్లి శీను మాట్లాడుతూ.. తనను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, ఐక్యత కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం మంథని పట్టణంలోని పురవీధుల గుండా ఆటో కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శీను ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**రుద్రంగి, అక్టోబర్ 1 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని పీఎం శ్రీ రుద్రంగి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మెరుగైన విద్యా సేవలు అందించేందుకు ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో భాగంగా ఈ నెల అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సమగ్ర విద్య అందించడంతో పాటు వారికి అవసరమైన ప్రత్యేక సేవలు,వ్యక్తిగత సహాయాన్ని అందించేందుకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. నియమితులయ్యే ఉపాధ్యాయులు ఐదు నెలల కాలానికి, నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు సేవలు అందించే అవకాశం ఉండగా, నెలకు రూ.16,500 పారితోషికం చెల్లించనున్నట్లు తెలిపారు.అర్హతలు గ్రాడ్యుయేషన్‌తో పాటు బి.ఎడ్. (స్పెషల్ ఎడ్యుకేషన్), బి.ఎడ్. (జనరల్)తో ఒక సంవత్సరం లేదా రెండేళ్ల స్పెషల్ ఎడ్యుకేషన్ డిప్లొమా,బి.ఎడ్. (జనరల్)తో పీజీ ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్, బి.ఎడ్. స్పెషల్ ఎడ్యుకేషన్‌తో పీజీ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.అలాగే మానసిక వైకల్యం, బహుళ వైకల్యాలు, శారీరక?న్యూరోలాజికల్ వైకల్యాలు, లోకోమోటర్ ఇంపెయిర్‌మెంట్, సెరెబ్రల్ పాల్సీ, దృష్టి లోపం, చెవిటితనం తదితర విభాగాల్లో ప్రత్యేక విద్యకు సంబంధించిన అర్హతలు ఉన్నవారు కూడా అర్హులుగా పేర్కొన్నారు.ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల బాధ్యతలు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం, విద్యార్థులకు వ్యక్తిగత విద్యా ప్రణాళికలు రూపొందించడం, (అసెస్మెంట్ సపోర్ట్), (ఇండివిజులాయిస్డ్ అసిస్టెన్స్) అందించడం, సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థులకు ప్రత్యేక విద్యా సేవలు కల్పించడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.అలాగే భవిత సెంటర్ తో సమన్వయం చేసుకోవడం,మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులతో కలిసి పనిచేయడం, ఇట్టి పాఠశాలలో అవసరమైన సేవలను అందించడం వంటి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు.అర్హత ఉన్న అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల వర్గాలు సూచించాయి.

## మహిళల స్వయం ఉపాధికి మంత్రి శ్రీధర్‌బాబు చేయూత

- కుట్టుమిషన్ శిక్షణతో ఆర్థిక స్వావలంబన
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి, అక్టోబర్ 01, (జనంసాక్షి) :**
మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సౌజన్యంతో మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గోకుల్‌నగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓర్రె స్వరూప సదయ్య యాదవ్ ఆధ్వర్యంలో, అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణను పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలకు ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటు లోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లె రామమూర్తి,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రొడ్డ బాపన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు కొట్టే అరుణ, వేణు, గోనె రాము, బండ సంపత్, కొట్టే నాగరాజు, సీనియర్ నాయకులు వేరవేని రాజమౌళి, మేకల ఓదెలు,మేకల మారుతి యాదవ్, కార్యకర్తలు,శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

# బాలరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**వేములవాడ రూరల్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
వేములవాడ రూరల్ మండల పరిధిలోని బాలరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలలోని 60 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 22 వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను వేములవాడ రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం తమ మాతృమూర్తి బండ హనుమవ్వ జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాలరాజుపల్లి గ్రామ సర్పంచ్ నేదురి ప్రేమలత నర్సయ్య, భాజపా మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బండ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఉపాధ్యాయులు పులి రామ్‌గోపాల్ గౌడ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.
?విద్యార్థుల చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన బండ మల్లేశం గారి ఉదారతను పలువురు అభినందించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సహాయం అందించినందుకు గానూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# 50వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 50వ డివిజన్ గాంధీనగర్‌లో డివిజన్ కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూర్ విచ్చేసి, డివిజన్ పరిధిలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పండుగ వేళ ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం సంతోషకరమని తెలిపారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నవ నిర్మాణ రామగుండం లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణం, విద్య, వైద్య సదుపాయాలతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తూ రామగుండాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి పనులు, మరోవైపు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ "అభివృద్ధి?సంక్షేమం సమతుల్యంగా సాగుతున్న నవ నిర్మాణ రామగుండం" కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రామగుండం భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, ప్రతి డివిజన్ అభివృద్ధిని తన బాధ్యతగా భావించి ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో 50వ డివిజన్‌ను కూడా మరింత అభివృద్ధి చేయడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పనిచేస్తానని కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిలకర రామస్వామి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు దాసరి అంజలి, యువజన నాయకులు గోనె తిరుమలేష్, మండిగం కుమారస్వామి, ఆర్పి ఒడ్డెపెల్లి రజిత, సిఓ శమంతకమణి, మహిళా నాయకురాళ్లు పులి శ్యామల, రజిత, సునీత, స్థానిక బస్తీ పెద్దమనుషులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి

# పోషకాహారం ఎంతో ముఖ్యం

**ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విద్యార్థినులతో ముచ్చటిస్తూ, వారితో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, చదువుపై ఏకాగ్రత పెరిగి విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, పాఠశాలల్లో హాజరు శాతం పెంపు, విద్యపై ఆసక్తిని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ జల్ద అరుణ శ్రీ, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లిలో ఆర్ ఎఫ్ సి ఎల్ ఆధ్వర్యంలో

# సి ఎస్ ఆర్ వైద్య శిబిరం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ ఎఫ్ సి ఎల్) ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వీర్లపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ శ్రీమతి కందుల స్వరూప సతీష్, కాంగ్రెస్ డివిజన్ ఇన్‌చార్జ్ కొక్కిరాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ వైద్య బృందం గ్రామస్థులకు వైద్య పరీక్షలు, వైద్య సంప్రదింపులు నిర్వహించి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేసింది. ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించగా, సుమారు 120 మంది వైద్య సేవలను పొందారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఆర్ ఎఫ్ సి ఎల్ చేపడుతున్న సి ఎస్ ఆర్ కార్యక్రమాలను అభినందించారు.



# ప్రచార కమిటీ చైర్మన్‌గా నెలకంటి రాము నియామకం..

**గోదావరిఖని, జనంసాక్షి ;**



రామగుండం నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్‌గా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్, మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్, మాజీ అధ్యక్షులు బొంతల రాజేష్ చేతుల మీదుగా, నెలకంటి రాము నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నెలకంటి రాము తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్

**ముస్తాబాద్ అక్టోబర్ 1 (జనం సాక్షి)**
సిరిసిల్ల జిల్లాలో జరిగిన బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పోతుగల్ గ్రామ సర్పంచ్ రెడ్డి పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ పోతుగల్ గ్రామ అభివృద్ధి కొరకు నిధుల కొరకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి త్వరలోనే నిధులు విడుదల చేస్తానని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు.



# జనగామలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి :**



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జనగామ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల (ఆవుల) శ్యామణి రమేష్ పాల్గొని విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించడం వల్ల వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు జ్యోష్నలత, స్వప్న, ఉపాధ్యాయులు వీ. శ్రీధర్, సంతోష్, వెంకటరాజం, రాజిరెడ్డి, సత్యనారాయణ, రమ్య, పీడీ శ్రీధర్, విద్యా కమిటీ చైర్మన్లు తతిజా బేగం, మల్క భవానితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, మరియు అరెల్ల రవితేజ పాల్గొన్నారు.